# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 346 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.18.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## ఏపీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన!



**అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 17**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి రానున్నారు. రాజధాని పనుల పున రుద్ధరణ కోసం మే 2న రానున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. తుళ్లూరు మండలం వెలగ పూడిలో ఉగాది రోజున పీ4 కార్యక్రమం జరిపిన ప్రదేశం లోనే ప్రధానమంత్రి కార్య క్రమం కూడా నిర్వహించను న్నారు. ఈ సందర్భంగా అక్కడ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నారని సమాచారం. ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని మంత్రులను సీఎం చంద్ర బాబు కోరారు. ఇప్పటికే సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు భవనాల తుది డిజైన్లను ప్రభుత్వం ఆమోదించింది. మూడేళ్లలో ఎట్టి పరిస్థితుల్లో వీటి నిర్మాణం పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారు. మంత్రుల చాంబర్లు, సంబంధిత హెచ్‌వోడీ కార్యాలయాలు ఒకేచోట ఉండేలా నిర్మాణాలు కొనసాగాలని సూచించారు. అంసెబ్లీలో అంతర్గత వసతులు ఎలా ఉండాలన్న అంశంపై స్పీకర్‌తోపాటు మంత్రులు పి.నారాయణ, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, లోకేశ్ సభ్యులుగా ఓ కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## మంత్రి సీతక్క చొరవతో సమయానికి జీతాలు పొందనున్న పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 17**

పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగులు మరియు గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (ఎస్ ఇ ఆర్ పి) ఆధ్వర్యంలో పనిచేస్తున్న వారితో కలిపి 92,000 మందికి పైగా ఉద్యోగులకు ఈ సంవత్సరం మే నెల నుండి సాధారణ ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే గ్రీన్ ఛానల్ ద్వారా వారి వేతనాలు/జీతాలు అందుకోనున్నారు. 115 కోట్లకు పైగా నెలవారీ కేటాయింపుతో కూడిన ప్రతిపాదనకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. అధికారిక వర్గాల ప్రకారం, బహుళార్ధసాధక కార్మికులు, గ్రామ పంచాయతీలు మరియు ఎం పి డి ఓకార్యాలయాలలో కంప్యూటర్ ఆపరేటర్లు, కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ పంచాయత్ కార్యదర్శులు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మరియు ఎస్ ఈ ఆర్ పి ఉద్యోగులు వంటి వివిధ వర్గాల ఉద్యోగులు ప్రయోజనం పొందనున్నారు. గ్రీన్ ఛానల్ లేనప్పుడు, ఆలస్యంగా జీతాలు చెల్లించడం మూడు నుండి నాలుగు నెలల వరకు పొడిగించడం వల్ల ఉద్యోగులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొనేవారు. లబ్ధిదారులలో ఎక్కువ మంది బహుళార్ధసాధక కార్మికులు, వీరి సంఖ్య 52,473, వీరిలో 22,011. మంది ఎస్ ఈ ఆర్ పి ఉద్యోగులు ఉన్నారు. ఈ ఉద్యోగుల దుస్థితిని పరిగణనలోకి తీసుకున్న పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని ఉద్యోగులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ఒప్పించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు

## తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందానికి జపాన్ లో ఘన స్వాగతం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 17**

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందానికి జపాన్ లో ఘన స్వాగతం లభించించి. టోక్యోలోని 100 ఏళ్ల చరిత్ర కలిగిన ఇండియా హౌస్‌లో జపాన్‌లోని భారత రాయబారి శిబు జార్జ్ తెలంగాణ ప్రతినిధి బృందాన్ని స్వాగతించి, వారికి ఘనంగా విందు ఇచ్చారు. జపాన్ లోని భారత రాయబారి తో ముఖ్యమంత్రి సమకాలీన అంశాలపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు ఎంపీ శ్రీమతి కనిమొళి కరుణానిధి గారు, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి , మాజీ ఎంపీ నెపోలియన్ , పలువురు అధికారులు పాల్గొన్నారు.

## జపాన్ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 17**

నేడు టోక్యోలో పలు కంపెనీల ప్రతినిధులతో భేటీ తౌషీబా ఫ్యాక్టరీని సందర్శించనున్న సీఎం రేవంత్.

## గ్లోబల్ యంగ్ లీడర్ల జాబితాలో రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం ప్రతినిధి : వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి సంబంధించిన గ్లోబల్ యంగ్ లీడర్ల జాబితాలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు చోటు దక్కింది. ఎకనామిక్ ఫోరం విడుదల చేసిన యంగ్ గ్లోబల్ లీడర్ల జాబితాలో భారతదేశం నుంచి ఎంపిక చేసిన ఏడుగురిలో రామ్మోహన్ నాయుడు ఒకరుగా ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పలు రంగాల్లో ఉత్తమ నాయకత్వం కనబరిచిన యువ నాయకులను వరల్డ్ ఎకనామిక్ ఫోరం గుర్తించి గౌరవం కల్పిస్తుంది.

## కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, పియూష్ గోయల్ తో పాటు ఇతర బీజేపీ అగ్ర నాయకులు నడ్డా ఇంట్లో సమావేశం అయ్యారు!

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్17**



మరో వైపు ప్రధాని మోడీజీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో సమావేశం అయ్యారు! ఏప్రిల్ 19 న ప్రధాని మోడీజీ జమ్ము కాశ్మీర్ పర్యటనకి వెళ్ళాల్సి ఉండగా అదీ రద్దు అయ్యింది. జమ్మూ కాశ్మీర్లో లో వందేభారత్ ట్రైన్ కి జెండా ఊపి ప్రారంభం చేయాల్సి ఉంది! వెస్ట్ బెంగాల్ లో రాష్ట్రపతి పాలన పెట్టడానికి అని అంటున్నారు కానీ యుసి సి కోసమే ఈ అత్యవసర సమావేశాలు జరుగుతున్నాయి అని ఇంకో వార్త కూడా వినిపిస్తున్నది! బహుశా యు సి సి బిల్లు గురుంచే అయి ఉండవచ్చు! ఎందుకంటే యూనిఫామ్ సివిల్ కోడ్ ని అమలు చేస్తే చాలా సమస్యలకి చెక్ పెట్టవచ్చు!

## ఈ ప్రభుత్వాన్ని మేము పడగొట్టడం ఏంటి? మాజీ మంత్రి కేటీఆర్

### బంగ్లాదేశ్ లాగా ప్రజలే పడగొడతారు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 17**



ఆర్ఆర్ ట్యాక్స్ అని, హెచ్ సీయూలో ఏదో జరుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడటం కాదు.. సీబీఐ, సీవీసీ, సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. హెచ్ సి యులోకి బుల్డోజర్లను పంపి తెలంగాణ ప్రభుత్వం ఆగమాగం చేస్తోందని మోదీ మాట్లాడారు.. ఎప్పు డో ఒకసారి మాట్లాడటం కాదు. కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది..? మోదీ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టు జడ్జితో ఇండిపెండెంట్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గురు వారం కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికార మదంతో విర్రవీగి రారాజులం, నియంతలం అని భావిస్తే అది పొరపాటు. గచ్చిబౌలి హెచ్ సీయూ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రజా స్వామ్యాన్ని కాపాడాయి.. న్యాయ వ్యవస్థ మీద నమ్మకం కలిగేలా జస్టిస్ గవాయ్ వ్యాఖ్యలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. ఆత్మాభిమానం ఉన్న ముఖ్యమంత్రి అయితే రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి. రేవంత్ రెడ్డి,కాబట్టి దులుపుకొని పోతున్నాడు అంటూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఇది విద్యార్థులు, పర్యావరణ ప్రేమికుల విజయం. సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి ధన్య వాదాలు. మా వాదనను సమర్థిస్తూ సెంట్రల్ ఎంపవర్డ్ రిపోర్టు లో పేర్కొందని కేటీఆర్ అన్నారు. విజయం తేలేదాక తాకట్టు పెట్టడానికి, లీజుకు ఇవ్వరాదని రిపోర్టులో స్పష్టంగా పేర్కొంది. ఆర్థిక అవకవతవలపై ఏజెన్సీల తో విచారణ చేయాలని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ సుప్రీంకోర్టుకు ఇచ్చినా నివేదికలో తెలిపిందని కేటీఆర్ అన్నారు. ఢిల్లీకి మూటలు వెళ్తున్నాయి.. అందుకే హెచ్ సీయూ వ్యవహారంలో రాహుల్ గాంధీ నోరు మెదపరంటూ కేటీఆర్ విమర్శించారు. జస్టిస్ గవాయ్ మీద కూడా రేవంత్ రెడ్డి, కేసుపెడతారే మో అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు.కొంత మంది పోలీసులు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా, ముఠాలా వ్యవహరిస్తు న్నారు. ట్వీట్లు, రీట్వీట్లు చేస్తే కేసులు పెడుతున్నారు. మా మీటింగ్ తర్వాత ఢిల్లీ వెళ్లి విచారణ సంస్థలను కలుస్తాం. మోదీ స్పందించకపోతే బీజేపీకి భాగస్వామ్యం ఉందని అనుకోవాల్సి వస్తుంది అని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు నోరెందు కు మెదపడం లేదు. రేవంత్ రెడ్డి పిరికి సన్నాసి.. ఇది పిరికి ప్రభుత్వం అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేము పడగొట్టుడు ఏంది.. బంగ్లాదేశ్ లాగా ప్రజలే కూలగొడతారు. ఈ ప్రభుత్వాన్ని పడగొట్టే ఖర్మ మాకేం పట్టలేదు. మా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి చెప్పింది అక్షర సత్యం. ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ అన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విచారణ జరగాలి

**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 17**





మంత్రి కేటీఆర్

రేవంత్ చేసిన 10 వేల కుంభకోణం మీద మేం చెప్పిందే నిజమైంది. హెచ్ సి యు భూములపై రూ.10 వేల కోట్ల కుంభకోణం జరిగిందని వారం రోజుల కింద చెప్పా. నిన్న సీఈసీ హెచ్ పి యు భూములపై ఆర్థిక పరమైన అవకతవకలు, ఉద్దేశపూర్వకంగా చేసిన అరాచక పర్వంపై స్పెషలైజ్డ్ ఏజెన్సీ ద్వారా ఇండిపెండెంట్ ఇన్విస్టిగేషన్ టీంను ఏర్పాటు చేయాలని నివేదిక ఇచ్చింది. ఈ రూ.10 వేల కోట్ల కుంభకోణం బయటకు రావాలంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆర్బీఐ కూడా ఇన్విస్టిగేషన్ చేయాలి హెచ్ సి యు భూములపై మాజీ

## హైదరాబాద్ లో రెండవ రోజు కొనసాగుతున్న ఈడీ సోదాలు

హైదరాబాద్ నివాస్ న్యూస్. ఏప్రిల్ 17



హైదరాబాద్ నగరంలో రెండవ రోజూ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ సోదాలు కొనసాగుతున్నాయి. దేశంలో ఆర్థిక నేరాలను అరికట్టే ఉద్దేశంతో ఈడీ చేపట్టిన ఈ దాడుల్లో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా సురానా ఇండస్ట్రీస్ ఎండీ నరేంద్ర సురానా నివాసంలో పెద్ద ఎత్తున నగదు స్వాధీనం కావడం కలకలం రేపుతోంది. ఈడీ ప్రాథమిక విచారణలో నరేంద్ర సురా నా పలు షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి, బ్యాంకుల నుంచి పొందిన రుణాలను వీటి ద్వారా అక్రమ లావా దేవీలకు ఉపయోగించినట్లు గుర్తించారు. ఈ షెల్ కంపెనీలకు నిధులు బదలాయింపుతో పాటు, భారీ మొత్తంలో రియల్ ఎస్టేట్ సంస్థల్లో పెట్టుబడు లు పెట్టినట్టు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారం పై ఈడీ మరింత లోతుగా విచారణ జరుపుతోంది. ఈ సోదాల్లో మరో కీలక సంఘటన సాయి సూర్య డెవలపర్స్‌కు చెందిన సతీ ష్ ఇంట్లో భారీగా నగదు స్వాధీనం కావడం. అలాగే సాయి సూర్య సంస్థల కార్యాలయాల్లోనూ కోట్లల్లో నగదు పట్టుబడింది. గతంలోనే సైబరాబాద్ పోలీసులు సతీష్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వట్టి నాగులపల్లి ప్రాంతంలో “వెంచర్” పేరుతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి మోసం చేసినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు.

# భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కలెక్టర్



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో మండల తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్తా పట్నాయక్ మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా వాకిటి శ్రీహరి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు చట్టాలపై, సంబంధిత సెక్షన్ లపై పూర్తి అవగాహనతో ఉండడం ఎంతో అవసరమని అన్నారు. చట్టాలను తెలుసుకొని మాట్లాడడం ద్వారా పనులు త్వరిత గతిన పూర్తి చేసుకోవడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**నివాస్ న్యూస్ పినపాక**

ఐటిడిఎ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో కట్టు మల్లారం పాఠశాల లో అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఐటిడిఎ ఇంజినీరింగ్ శాఖ అతి తక్కువ కాలం ఐదు నెలలలో పూర్తి చేసినందుకు గాను ఇంజనీరింగ్ అధికారులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందించారు. పాల్వంచ ఐటిడిఎ ఇంజినీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ప్రశంసించడం పట్ల సంతోషంగా ఉందని డి ఈ టి. మధుకర్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ సూచన మేరకు పాఠశాల ఆవరణలో డి ఈ మధుకర్, ఎఇ ప్రసాద్ మరియు పాఠశాల సిబ్బంది మొక్కలు నాటడం జరిగింది.


# త్వరలో సూది లేని ఇంజెక్షన్!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 17**

త్వరలోనే సూదిలేని ఇంజెక్షన్ ను అందుబాటులోకి తీసుకొస్తామని 'ఇంటెగ్రి మెడికల్' సంస్థ ప్రకటించింది. "ఎన్-ఫిస్' పేరిట సూది రహిత ఇంజెక్షన్లను అందుబాటులోకి తీసుకొచ్చాం. ఈ పరికరం మందును అధిక వేగంతో చర్మం పై ఉండే రంధ్రాల్లోకి జొప్పిస్తుంది. దాంతో ఎలాంటి నొప్పి లేకుండా కండరాల్లోకి ఔషధం వెళ్తుంది. దీనిని దేశంలో వెయ్యి మంది వైద్యులు ప్రయోగాత్మకంగా వినియోగిస్తున్నారు" అని ఇంటెగ్రి మెడికల్ సంస్థ తెలిపింది.

# హైదరాబాద్ మెట్రో చార్జీల పెంపు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 17**

రూ.6500 కోట్ల భారీ నష్టాల్లో ఉన్నట్లు తెలిపిన ఎల్/టి మెట్రో సంస్థ కోవిడ్ సమయంలో తీవ్రంగా నష్టపోయామని, మెట్రో చార్జీలు పెంచాలని అప్పటి ప్రభుత్వాన్ని కోరిన ఎల్/టి సంస్థ కానీ అప్పటి ప్రభుత్వం చార్జీల పెంపుకు సుముఖత చూపకపోవడంతో వాయిదా కానీ ఇప్పుడు చార్జీల పెంపు తథ్యమని అంటున్న ఎల్/టి సంస్థ ఇటీవల బెంగళూరులో 44% మెట్రో చార్జీలు పెరగడంతో, హైదరాబాద్ లో ఎంత పెంచాలనే యోచనలో ఎల్/టి మెట్రో సంస్థ ఇప్పటికే రూ.59 హాలిడే సేవర్ కార్డు రద్దు, మెట్రోకార్డుపై రద్దీ వేళల్లో 10% డిస్కౌంట్ ఎత్తివేసిన సంస్థ.

# నువ్వా నేనా: ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ ఉత్కంఠ పోరు

## చివరికి సూపర్ ఓవర్‌లో ఢిల్లీ విజయం సాధించింది



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 17**

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ అభిమానులకు కావాల్సిన వినోదాన్ని అందించింది. ఆఖరి బంతి వరకు ఇరు జట్లను విజయం దోబూచులాడింది. చివరి బంతికి మ్యాచ్ టై కాగా.. సూపర్ ఓవర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఢిల్లీ బ్యాటర్లలో అభిషేక్ పోరెల్ (49బీ 37 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), రాహుల్ (38బీ 32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు), స్టబ్స్ (34 నాటౌట్‌బీ 18 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు), అక్షర్ పటేల్ (34బీ 14 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు )లు రాణించారు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ రెండు వికెట్లు తీశాడు. మహేశ్ తీక్షణ, వనిందు హసరంగ చెరో వికెట్ పడగొట్టారు. అనం తరం లక్ష్య ఛేదనలో రాజ స్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 188 పరుగులే చేసింది. రాజస్థాన్ బ్యాటర్లలో నితీశ్ రాణా (51బీ 28 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లు), యశస్వి జైస్వాల్ (51బీ 37 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) లు రాణించారు. ఢిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్‌లు తలా ఓ వికెట్ పడగొట్టారు. మ్యాచ్ టైగా ముగియడం తో సూపర్ ఓవర్ అనివార్యమైంది. సూపర్ ఓవర్‌లో స్టార్క్ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో రాజస్థాన్ 11 పరుగలే చేసింది. 12 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ నాలుగో బంతికే ఛేదించింది. చివరి సారిగా 2021లో ఐపీఎల్‌లో సూపర్ ఓవర్ జరిగింది. అప్పుడు కూడా ఢిల్లీ గెలవడం విశేషం. నాటి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ పై ఢిల్లీ విజయం సాధించింది.

# లక్ష్మీదేవిపల్లి మండలం పరిషత్ ఎంపీడీవో గా పదోన్నతి పొందిన అంకుబాబు


## శుభాకాంక్షలు తెలిపిన సేవాలాల్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్




**నివాస్ న్యూస్ లక్ష్మీదేవిపల్లి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం పరిషత్ ఎంపీడీవో గా పదోన్నతి పొందిన అంకుబాబును సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు శ్రీనివాస్ నాయక్,గోర్ బంజారా జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ నాయక్. సంఘం నాయకులు ఉన్నారు.

# మందుబాబులకు షాక్.. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో పెరగనున్న మద్యం ధరలు..?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 17**

ఇప్పటికే బీర్ల ధరలను 15% పెంచిన ప్రభుత్వం ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది చీప్ లిక్కర్ మినహాయించి.. రూ.500 కంటే ఎక్కువ ఉన్న లిక్కర్ బాటిళ్లపై కనీసం 10% పెంచనున్నట్లు సమాచారం బాటిల్లైపై కనీసం రూ.50 పెరిగే అవకాశం అధికారులతో సమీక్షించిన అనంతరం ధరల పెంపుపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

# అబాకస్ పరీక్షల్లో మాధురి కి రాష్ట్రస్థాయి ర్యాంకులు

శంకవరం :**నివాస్ న్యూస్ ప్రతినిధి**రాష్ట్రస్థాయిలో నిర్వహించిన అబాకస్ వైదిక్ గణిత పరీక్షల్లో కత్తిపూడి మాధురి స్కూల్ సంబందించిన విద్యార్థులకు ముగ్గురికి ర్యాంకులు వచ్చినట్లు స్కూల్ నిర్వాహకులు తెలిపారు.వీరిలో నాలుగో తరగతి చదువుతున్న వంగలపూడి ఆర్డీఎస్ మణికంఠ కు అబాకస్ లెవెల్ టూ లో ఫస్ట్ ర్యాంక్ మూడో తరగతి చదువుతున్న దాడి పట్ల సత్య భాస్కర్ కు లెవెల్ వన్ లో థర్డ్ ర్యాంకు,7వ తరగతి చదువుతున్న తాటిపాకల శివ దుర్గ రామ్ చరణ్ కు లెవెల్ 4లో థర్డ్ ర్యాంక్ సాధించారు.ఈ అవార్డులు సాధించిన విద్యార్థులకు ఇటీవల కాకినాడ లో ఉన్న బీ హబ్ ఫ్యాబ్రిన్ కన్వెన్షన్ హాల్లో బహుమతి ప్రధానం చేశారు.

# వృక్షాలకు జీవితం - విద్యార్థులకు న్యాయం!

## సుప్రీం కోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి

## 400 ఎకరాల భూముల పరిరక్షణకు సుప్రీం కోర్టు స్టే ఆర్డర్ పర్యావరణ పోరాటానికి న్యాయ విజయం

**హైదరాబాద్ నివాస్ న్యూస్, ఏప్రిల్ 17**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సి యు) పరిధిలోని కంచెగచ్చిబౌలి ప్రాంతంలోని విలువైన 400 ఎకరాల భూములపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న వివాదాస్పద నిర్ణయాన్ని సుప్రీం కోర్టు స్టేటస్ కో ఆర్డర్ ద్వారా నిలిపివేయడం పట్ల దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయవాది మరియు బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకుడు పిట్టా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,

"వృక్ష సంపదను కాపాడితే మానవాళి బతకగలదు. వంద ఎకరాల్లో తొలగించిన చెట్ల స్థానంలో మళ్లీ మొక్కలు నాటి పచ్చదనాన్ని పునరుద్ధరించాలి." అని అన్నారు.

విద్యార్థుల పోరాటానికి చట్టబద్ధ గౌరవం

పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు, పర్యావరణవాదులు చేపట్టిన నిరసనలు ఈ కేసులో కీలకంగా మారాయని, వారి ఆందోళనల ఫలితంగా ఈ విజయాన్ని సాధించగలిగామని పిట్టా శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ తీరు పట్ల విమర్శలు

అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రభుత్వం సుప్రీం కోర్టు ముందు ముద్దాయిలా నిలవాల్సి వచ్చిందని, అలాగే విద్యార్థులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

దేశవ్యాప్తంగా మద్దతు

ఈ సుప్రీం తీర్పును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, డీకే అరుణ, జీ నాగేశ్ తదితరులు స్వాగతించారు.

పర్యావరణ పరిరక్షణకు చట్టబద్ధ మద్దతు

"పర్యావరణ పరిరక్షణ అనేది ఒక ఎంపిక కాదు, ఇది భవిష్యత్తు పట్ల మన బాధ్యత."

ఈ తీర్పుతో విద్యార్థుల సంకల్పానికి న్యాయబద్ధ గౌరవం లభించిందని పిట్టా శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీం కోర్టులో విచారణ

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 17వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా మొత్తం 73 పిటిషన్లు దాఖలు విచారణ చేపట్టిన జస్టిస్ సంజీవ్ కన్నా ధర్మాసనం వివరణ ఇచ్చేందుకు సమయం కోరిన కేంద్రం కేంద్రానికి వారం రోజుల సమయం ఇచ్చిన సుప్రీం కోర్టు వక్ఫ్ బోర్డులో ఎలాంటి కొత్త నియామకాలు చేపట్టవద్దని ఆదేశం తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు చేయొద్దన్న CJI






# నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా.మదనాపూర్ మండలం,నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలి రైతులను నట్టేట ముంచిన నూజివీడు సీడ్స్ నూజివీడు సీడ్స్ యాజమాన్యంపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మదనాపూర్ మండలం గోపన్ పేట గ్రామంలో నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో మాట్లాడి, ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ యాజమాన్యం ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా రైతులను నమ్మించి నకిలీ సీడ్స్ వ్యాపారం చేస్తుందన్నారు. అలంపూర్ నియోజకవర్గం, మారు మునగాల గ్రామానికి చెందిన లక్ష్మీకాంత రెడ్డి అనే ఏజెంట్ ఎకరానికి 40 బస్తాల దిగుబడి వస్తుందని నమ్మబలికి రైతులకు నకిలీ సీడ్స్ ఇచ్చారని, తీరా పంట చూస్తే ఎకరానికి 10 నుంచి 20 బస్తాలకు మించడం లేదన్నారు.. ఆరుగాలం కష్టపడి తిండితినక, నిద్రలేక వ్యవసాయం చేస్తున్న రైతులకు నకిలీ విత్తనాలు పంపిణీ చేసి రైతులను తీవ్ర అప్పులపాలు చేసిన నూజివీడు కంపెనీపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు కి, ఎస్పీ కి విజ్ఞప్తి చేశారు. మాకు విత్తనాలు విక్రయించిన ఏజెంట్ ఫోన్ ఎత్తడం



లేదని, ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, తమకు ఎలాగైనా న్యాయం జరిగేలా చూడాలని స్థానిక రైతులు రాచాలతో మొరపెట్టుకున్నారు. వెంటనే ఏజెంటుకు ఫోన్ చేస్తే ఎత్తకపోవడంతో హెడ్ ఆఫీస్ కు ఫోన్ చేయగా అతడు నిర్లక్ష్య సమాధానం ఇవ్వడంతో అతడిపై రాచాల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సాగుకు సరిపడా విత్తనాలు సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, రైతులు కొండన్న, ఆంజనేయులు, వెంకటేష్, విష్ణు గౌడ్, మహమూద, వెంకటన్న, దాసరి కొండన్న తదితరులు పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ నాయకులతో మీకు ఎం సంబంధం వీరయ్య

## భద్రాచలం లో కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ పార్టీ నా మంగపేట మండలం లో పరామర్శలు చేసే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నాకు సమాచారం ఇవ్వకుండా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో మీకు ఏంటి సంబంధం మండలం లో కాంగ్రెస్ పార్టీ లీడర్ లు నాయకులు మీకు కనపడలేదా

**మంగపేట మండలం నివాస్ న్యూస్ ఏప్రిల్ 17**



పరామర్శ చేయడం తప్పు కాదు కానీ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎందుకు ఇన్ఫర్మేషన్ ఇవ్వలేదు సీనియర్ – సిన్సియర్ నాయకుడిని అని చెప్పుకోవడం కాదు వీరన్న. ములుగు నియోజకవర్గం లో శాసన సభ సభ్యురాలి గా పోటీ చేసిన సీతక్క ని ఓడగొట్టేందుకు శత విధాలా ప్రయత్నం చేసిన బి ఆర్ ఎస్ లీడర్ లతో మీరు కలిసి వెళ్లడం మీ విజ్ఞతకే తెలియాలి. మీతో పాటు గా ప్రయాణం చేసిన మా మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ గుమ్మడి సోమయ్య, పూజారి సురేందర్ బాబు,ముఖర్జీ, చింత పరమాత్మ, నాసిరెడ్డి నాగిరెడ్డి, లాంటి నాయకులు మీకు గుర్తుకు రాలేదా అస్సలు ఇక్కడ వున్నా బి ఆర్ ఎస్ నాయకులు ఏ పార్టీ చెందిన వాళ్ళో తెలుపాలి భద్రాచలం లో కాంగ్రెస్ పార్టీ ములుగు లో బి ఆర్ ఎస్పార్టీ నా సీనియర్ నాయకుడివి అనే కదా మీకు భద్రాచలం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ను చేసింది కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీటీసీ నుండి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా మూడు సార్లు ఎమ్మెల్యే గా అవకాశం ఇస్తే మీరు మాజీ బీజేపీ, నాయకులతో కలిసి ప్రోగ్రామ్ లు చేయడం ఏంటీ. అస్సలు బి ఆర్ ఎస్ పార్టీ తో మీకు వున్నా సంబంధం ఏంటీ కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ కి వెన్నుపోటు పొడిచే రాజకీయం ఇకనైనా మానుకోవాలి... మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి.

# జనసేనలోకి ముగ్గురు గ్రేటర్ విశాఖ వైసీపీ కార్పొరేటర్లు.



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 17

పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేనలో చేరిక. జనసేనలో చేరిన తిప్పల వంశీరెడ్డి, కుంచె జ్యోత్స్న, బెహరా స్వర్ణలత.

# ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 17

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవాళ ఎస్సీ వర్గీకరణ అమలుకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈ అర్డినెన్స్‌కు ఆమోద ముద్ర వేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, ఉత్తర్వులుజారీ చేశారు. మొత్తం 15 శాతంగా ఎస్సీ రిజర్వేషన్లు ఉ ంటాయి. మూడు భాగాలుగా ఎస్సీ రిజర్వేషన్లను విభజిస్తారు. గ్రూప్-ఏలో ఒక శాతం, గ్రూప్-బీలో 6.5 శాతం, గ్రూప్-సీలో 7.5 శాతం రిజర్వేషన్లు ఉంటాయి. ఎస్సీలకు ఏపీలో విద్య, ఉద్యోగాల్లో సమానంగా అవకాశాలు కల్పించాలని భావిస్తే ఏపీ సర్కారు ఈ ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. ముసాయిదా ఆర్డినెన్స్‌కు క్యాబినెట్ బుధవారమే ఆమోద ముద్ర వేసింది. ఇక త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఎస్సీ వర్గీకరణ ముసాయి దా ఆర్డినెన్స్ ప్రకారం.. 59 ఉ పకులాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు ఇటీవలే ఏపీ సర్కారు తెలిపింది. గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయ నున్నట్లు చెప్పింది. అలాగే, గ్రూప్-2లోని 18 ఉప కులాలకు 6.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేస్తా మని పేర్కొంది. ఇక గ్రూప్-3లోని 29 ఉప కులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పింది

# విద్యార్థులు అన్నిరంగాలలో నైపుణ్యత సాధించాలి 64 వ వార్డు కార్పొరేటర్ తల్లి గోవిందరెడ్డి



గాజువాక, నివాస్ న్యూస్ ఏప్రిల్ 17

గ్రేటర్ విశాఖ మహా నగర పాలక సంస్థ 64వ వార్డు గంగవరం గ్రామం బాబూజీ విద్యాలయం యానివర్స్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా ముఖ్య అతిథులుగా 64వ కార్పొరేట్, జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవిందరెడ్డి హాజరయ్యారు. కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి విద్యార్థుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ చదువులోనే కాకుండా క్రమశిక్షణలోను కూడా ఉత్తీర్ణతగా ఉండాలని మీ తల్లిదండ్రులకు ఉ పాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని నేటి బాలలే రేపటి పౌరులని దేశ భావితరాలకు భవిష్యత్తుకు మీరేనని, విద్యతోపాటు అన్ని రంగాలలో నైపుణ్యత సాధించాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు,వార్డు అధ్యక్షులు చోడి పిల్లి ముసలయ్య, పెంటారావు, సతీష్, దేవుడు, బంగారి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొనసాగింపు ఖాయం..!

## పురమల్ల శ్రీనివాస్ పదవి కొనసాగింపు ఖాయం!
## గాంధీభవన్ నుంచి స్పష్టమైన సంకేతం ..!
## బీసీల ఎదుగుదలకు లక్ష్యంగా కాంగ్రెస్ జోరు..!
## ఎట్టి పరిస్థితిలో శ్రీనివాసు మార్చేది లేదన్న గాంధీభవన్



హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ (ఏప్రిల్ 17):కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో ఇటీవలి రోజులుగా కొన్ని అసత్య ప్రచారాలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురమల్ల శ్రీనివాస్‌ను తప్పించబోతున్నారన్న ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి.

అయితే ఈ ప్రచారాలకు గాంధీభవన్ తుది గుణపాఠం చెప్పింది.

"ఇన్చార్జ్ మార్పు అసత్యం – కొన్ని వ్యక్తిగత లాలసల పుట్టుక మాత్రమే" అంటూ అధికారికంగా ప్రకటించింది.

పురమల్ల శ్రీనివాస్ – శ్రమజీవి నాయకుడిగా విశ్వసనీయత సంపాదించిన నాయకుడు

పురమల్ల శ్రీనివాస్ ఉద్యమాలకు నుడితిరిగిన నాయకుడు. ఓటమి తరువాత కూడా ప్రజల్లో తిరిగి విశ్వాసం పొందుతూ, పార్టీ పునాది బలోపేతానికి శ్రమించారు. గ్రామాల నుండి పట్టణాల వరకూ తిరుగుతూ ప్రజాసమస్యలు వినిపిస్తూ కాంగ్రెస్‌కు పునర్వైభవాన్ని తీసుకువచ్చారు.

బీసీ నాయకుడిపై దుష్ప్రచారం – సామాజిక సమతుల్యతపై దాడి?

ఈ తప్పుడు ప్రచారాల వెనుక బీసీ వర్గానికి చెడ్డపేరు తేల్చే కుట్రలే పని చేస్తున్నాయని పార్టీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

"పని చేసేవారికి పదవి ఇవ్వాలి – బంధువులకు కాదు" అనే కార్యకర్తల హెచ్చరిక గాంధీభవన్ దృష్టికి వెళ్లాల్సిన సమయం ఇదే.

పార్టీ అంతర్గత ఐక్యతకు చెక్ పెట్టే ప్రయత్నాలు

పురమల్ల శ్రీనివాస్‌ను తొలగించాలన్న ప్రచారం పార్టీకి హానికరమని స్పష్టమవుతోంది. ఇది కేవలం నాయకత్వంపై పగతో, వర్గీయ అసహనంతో చేయబడిన దుష్ప్రచారమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

పున్నం ప్రభాకర్ కీలక పాత్రలోకి..

కరీంనగర్ ఎంపీగా పున్నం ప్రభాకర్ ఈ పరిస్థితిలో బీసీ వర్గం, యువతలో నమ్మకాన్ని కాపాడేందుకు తన స్థానాన్ని వినియోగించాలి. అసత్య ప్రచారాలను ఖండిస్తూ పార్టీకి స్థిరత్వం ఇవ్వాల్సిన సమయం ఇది.

గాంధీభవన్ స్పష్టత – కాంగ్రెస్‌కు ప్రజల నమ్మకమే ప్రాణవాయువు

ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ, పార్టీ శ్రమజీవి నాయకులకే పదవులు ఇచ్చి ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టాల్సిన అవసరం ఉంది. గాంధీభవన్ అధికారికంగా ప్రకటించిన ప్రకారం "కరీంనగర్ ఇన్చార్జ్‌గా పురమల్ల శ్రీనివాస్‌నే కొనసాగిస్తారు. ఆయన సేవలపై పూర్తి విశ్వాసం ఉంది."తుది సందేశం – అసత్య ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలి కరీంనగర్ కాంగ్రెస్ పునాదులు బలంగా ఉండాలంటే, బీసీ వర్గానికి చెందిన శ్రమజీవి నాయకులను వెన్నుదన్నుగా నిలబెట్టాలి. "పదవి బంధుత్వానికి కాదు – ప్రజాసేవకే" అనే గాంధీభవన్ సందేశాన్ని ప్రజలు గుండెలో గుదిబండలా గుద్దుకోవాలి.

# ట్రాఫిక్ పోలీసులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన డాక్టర్ అగర్వాల్





రాజమహేంద్రవరం జిల్లా: నివాస్ న్యూస్ ప్రతినిధిడాక్టర్ అగర్వాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులకు కూలింగ్ కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక ఏవి అప్పారావు రోడ్డు లో ఉన్న అగర్వాల్ హాస్పిటల్ నందు దాదాపు 300 మంది ట్రాఫిక్ పోలీసులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేసినట్లు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సత్తి విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ డాక్టర్ అగర్వాల్ సంస్థ దేశంలోనే అత్యధిక బ్రాంచ్ లు ఉన్న పేరున్న ముఖ్య కంటి హాస్పిటల్ అని, రాజమహేంద్రవరంలో బ్రాంచ్ కి మంచి పేరు ఉందని, ట్రాఫిక్ పోలీసులకు, పోలీస్ డిపార్ట్మెంట్ కి వారు చేస్తున్న సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ముఖ్యంగా ఎండాకాలంలో నిత్యం ఎండలో నిలబడుతూ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి ఉచితంగా కూలింగ్ కళ్ళజోళ్లను ఇవ్వటం సంతోషించ దగ్గ విషయమని ఎస్పీ అన్నారు. ఈరోజు దాదాపు.... మంది ట్రాఫిక్ పోలీసులు డాక్టర్ అగర్వాల్ సంస్థ ద్వారా ఈ వేసవికాలంలో ట్రాఫిక్ పోలీసులు ఎండలో కంటికి ఇబ్బంది పడకుండా చల్లటి కళ్ళజోడును ఉచితంగా అందించడం హర్షించతగ్గ విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ అగర్వాల్ సంస్థ మేనేజర్ డైరెక్టర్ సత్తి విజయ్ మాట్లాడుతూ మా సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు దేశంలోనే కాకుండా మన రాష్ట్రంలో రాజమండ్రి బ్రాంచ్ లో నిత్యం ఎండలో కష్టపడే ట్రాఫిక్ పోలీసులకు కూలింగ్ కళ్ళజోళ్ళు అందజేయడం తమకు ఎంతో ఆనందంగా ఉ ందని ఆయన వ్యాఖ్యానించారు.. డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్ లో కంటి సంబంధిత చికిత్స కోసం ప్రత్యేక స్పెషలిస్ట్ డాక్టర్లు ఉన్నారని, ఉత్తమమైన చికిత్స కోసం డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్ సంప్రదించగలరని ఆయన కోరారు.. దాదాపు కొన్ని సంవత్సరాల నుంచి దేశవ్యాప్తంగా లక్షల మందికి తమ ఆసుపత్రి ఉ త్తమ చికిత్స అందించిందని మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీకి అడిషనల్ ఎస్పీకి, డీఎస్పీ లకు, ట్రాఫిక్ పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో డాక్టర్ అగర్వాల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సత్తి విజయ, డాక్టర్ వరప్రసాద్ కార్యం శెట్టి( కేట్రాక్ట్ ఫాకో నిపుణులు), జయకుమార్ రెడ్డి( రీజినల్ మేనేజర్, కార్పొరేట్ రిలేషన్స్ ఏపీ ), అఖిల్ (క్లస్టర్ మేనేజర్– ఆపరేషన్స్), అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ, అడిషనల్ ఎస్పీ ఏవి సుబ్బరాజు, అడిషనల్ ఎస్పీ అర్జున్, అడిషనల్ ఎస్పీ ఆర్మీడ్ చెంచిరెడ్డి, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు : ఎంపీ పుట్ట మహేష్





ఏలూరు జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి నేటి విద్యార్థినీ, విద్యార్థులను రేపటి భావి భారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అన్నారు. జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలలకు 2 కోట్ల విలువైన ప్రయోగ పరికరాలను అందించే కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి.. ధాత్రిరెడ్డి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లతో కలిసి స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ విద్యా ద్వారానే అభివృద్ధి సాధ్యమని, దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో మన దేశం అభివృద్ధి పధంలో పయనిస్తున్నదన్నారు. పాఠశాలల స్థాయి నుండి విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించాలని, ప్రతీ విషయాన్నీ తెలుసుకోవాలనే ఉత్సుకతను విద్యార్థులలో రేకెత్తినప్పుడే వారు జీవితంలో ముందుకు వెళ్తారన్నారు. విద్యా, వైద్యం రంగాలలో ప్రజలకు ఉత్తమ సేవలందించడం ప్రభుత్వ ప్రాధాన్యతన్నారు. రాష్ట్ర విద్యా శాఖామంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారని, విద్యార్థులకు మంచి చదువుకునే వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. విద్యా బోధనలో ప్రయోగశాలలో నేర్చుకున్న విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగశాలలు పేరుకుమాత్రమే ఉండేవన్నారు. , ఇప్పుడు ఆ పరిస్థితిని మార్చి ప్రతీప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగశాలలు, క్రీడామైదానాలు, అదనపు తరగతి గదులు వంటి మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు . తాను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్య అభ్యసించానని, తాను చదివిన పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్ అందించానన్నారు. ఏలూరు జిల్లాలోని ప్రతీ మండలంలోనూ 2 ఉన్నత పాఠశాలలలను గుర్తించి, ఒకొక్క పాఠశాలకు 4 లక్షల రూపాయలు విలువ చేసే ప్రయోగ పరికరాలు అంధిస్తున్నానన్నారు. వీటిని చక్కగా వినియోగించుకుని విద్యార్థులు విద్యని అభ్యసించి అభివృద్ధిలోకి రావాలని, అదేసమయంలో సెల్ ఫోన్ లో సామజిక మాధ్యమాలకు బానిస కావద్దన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని పెంపొందించే విధంగా 2 కోట్ల రూపాయలతో ప్రయోగ పరికరాలు అందించడం అభినందించదగిన విషయమన్నారు. జిల్లా పరిషత్ ద్వారా 50 లక్షల రూపాయలతో విజయకేతనం పుస్తకాన్ని విద్యార్థులకు అందించామని, వీటి వినియోగంతో పాఠశాలల్లో ఉతీర్ణతా శాతం పెరిగిందన్నారు. ఇంచార్జి జిల్లా కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి మాట్లాడుతూ క్లాస్ రూమ్ లో విన్న పాఠాలతో పాటు ప్రయోగాల ద్వారా తెలుసుకున్న జ్ఞానం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు ఏ రంగంలో అభిరుచి ఉందొ తెలుసుకుని, ఆ రంగంలో వారికి ఉత్తమ విద్యను అందించి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంతటి ఉన్నత స్థానానికి చేరుకున్నానని, ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత ప్రమాణాలు కలిగిన ఉపాధ్యాయులు ఉంటారన్నారు.

# తెలంగాణ మానవ హక్కుల కమిషన్ నూతన చైర్ పర్సన్, సభ్యుల నియామకం



హైద్రాబాద్ నివాస్.న్యూస్ ఏ ప్రిల్17

చైర్ పర్సన్ గా జస్టిస్ షమీమ్ అక్తర్, సభ్యులుగా శ్రీవది ప్రవీణ, కిషోర్ సంతకాలు చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు.

# టిపిసిసి లీగల్ సెల్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన



నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 17 ,కొత్తగూడెం జిల్లా కోర్టు ఆవరణలో నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై ఈడి నమోదు చేసిన తప్పుడు చార్జిషీట్ పై నల్ల బ్యాడ్జీలతో గురువారం నిరసన వ్యక్తం చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ స్టేట్ లీడర్ యాస యుగంధర్ మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వారికనుసన్నలలో కావాలని కుట్రపూరితంగా సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై తప్పుడు చార్జి సీటులు దాఖలు చేశారని ఆరోపించారు

# సిపిఐ నిరవాధిక దీక్షకి సమాధానం చెప్పలేక పరారైన రెవెన్యూ అధికారులు

## ఈసారి దీక్షలు లేవు బాధితులకు భూమిఅప్పగింతే సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ మండిపాటు





కాకినాడ జిల్లా పిఠాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 17:పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ నియోజవర్గంలో ప్రజలకి అందుబాటులోకి లేని కారణంగా నియోజకవర్గంలో అవినీతి అక్రమాలు, కబ్జాలు ఎక్కువైపోయాయని అడిగేవారు లేరనే కొమరగిరి లేఔట్ -2 ,72ఎకరాలుపేదలు ఇళ్ల స్థలం సైతం కబ్జాదారులకు కట్టబెట్టి అంక్రమంగాపంటపండించడంజరుగుతుందనిఆ పంటను ప్రభుత్వం స్వాధినంలో పాటపెట్టి ప్రభుత్వానికే అప్పగిస్తామని కబ్జా దారులు పంటను పట్టుకు పోయినా కేసులుకట్టలేదనిగురువారంయు, కొత్త పల్లి మండలం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర నిరవధిక దీక్ష చేబడుతుండగా అధికారులు పరారైయ్యారని నిరవధిక దీక్షలో ప్రాగాణంలోసిపిఐ నాయకులుసాకా రామకృష్ణ మీడియాతో అన్నారు ప్రజలకి అత్తారింటికి దారేదని సినిమా చూపించారు గాని పవన్ నియోజవర్గంలో పేదవారికి ఇళ్ల స్థలానికి దారి చూపించలేదని ఆయన సటేర్లువేసారుప్రజల సొమ్ముతో 72 ఎకరాలు కొనుగోలు చేసి కబ్జాదారులు పాలు చేస్తున్నారని ఆ కబ్జాదారులపై తక్షణవే చర్యలు చేపట్టకపోతే రాష్ట్ర కార్యవర్గంతో చర్చించి నిరుపేదలకు72ఎకరాలు3సెంట్లు చెప్పునపంచుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్లేబరేషన్ సిపిఐ ఎంఎల్లేబరేషన్ పార్టీ జిల్లా నాయకులు కొడుకు సత్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నక్క శ్రీనివాసరావు, కేశపోయిన గోవిందు, మాట్లాడు సుధాకర్ ,మాట్లాడ రాజు ,తదితరులు పాల్గొన్నారు.

# దళిత పేటలో కంపు


దేవరాపల్లి (అనకాపల్లి) : దేవరాపల్లి, దళిత పేటలో కంపు కోడుతుందని, పేదలు దళితులు ఆనారోగ్యం పాలవుతున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి.వెంకన్న పేర్కొన్నారు. బుధవారం దేవరాపల్లి దళిత పేటలో గుల్లిపల్లి వారి చెరువును పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ చెరువుకు ఒకప్పుడు ఆయకట్టుభూమి ఉండేదని, ఇప్పుడు చెరువు చుట్టు ఇల్లులు, నిర్మాణం జరగడంతో చెరువు నిరుపయోగంగా ఉందని తెలిపారు

# షిర్డీసాయిబాబా ఓం సాయి.. శ్రీ సాయితో ప్రతిధ్వనించిన జంక్షన్ ప్రాంగణం.....



రెంటచింతలనివాస్ న్యూస్ ప్రతినిధి రెంటచింతల, (ఏప్రిల్ 17) ఓం సాయి. శ్రీ సాయి జయ జయ సాయి తో పాలువాయిజంక్షన్ ప్రాంగణం ప్రతిధ్వనించింది. ఆలయ ప్రతిష్ట జరిగి '25 సంవత్సరాల వేడుకలను (సిల్వర్ జూబ్లీ) పురస్కరించు కుని చివరి రోజైన గురువారం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించా రుఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా వందలాది మంది భక్తులు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చి స్వామి వార్ల దర్శనం కోసం క్యూలో నిల్చున్నారు. గణపతి పూజ, అగ్నిప్రతిష్టాపన మంటప, దేవతారాధన, పూర్ణా హుతి నిర్వహించారు. వివిధ భక్తి గీతాలకు లయబద్ధంగా వ్యవహరించి కోలాటం వేసిన మహిళా భక్త బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. -భారీగా అన్నదానం చేసినట్లు ఆలయ చైర్మన్ పందిరి శ్రీనివాసరావు చెప్పారు ఆలయ పూజారులు గోపాల్ పాండే, గౌరవ పాండే బ్రహ్మశ్రీ జిగురు నరశింహ శర్మ నేతృత్వంలో వివిధ రకాల పూజా కార్యక్రమాలు: . అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

# సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర



శేరిలింగంపల్లి 17 ఏప్రిల్ నివాస్ న్యూస్ ప్రతినిధి శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్ బస్తీలలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్లు, డ్రైనేజీ మరియు పలు సమస్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని, బస్తిల్లో పలు చోట్ల స్ట్రీట్ లైట్లు లేక చీకట్లో నడవాల్సిన పరిస్థితి నెలకొందని కార్పొరేటర్ గారి దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం బ్రిజేష్, డిజిఎం నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్, శ్రీకాంత్, గఫర్, సాయికిరణ్ గౌడ్, మహేష్, సుధాకర్ రెడ్డి, నర్సింహా, సత్యనారాయణ, నరసింహ, నర్సింహా రెడ్డి, దస్తగిరి, రజాక్, అలీ, శ్రీనివాస్, అశోక్, రేణు, రమేష్, నాగేశ్వరావు, రామకృష్ణ, శేషరావు, ప్రవీణ్, గౌతమ్, గిరిజ, లక్ష్మి, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకులు సమావేశం




కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి స్థానిక షాజి మంజిల్ నందు టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ రహీం నాయకులు ఆన్సర్, కరీముల్లా , మస్తాన్, కమ్మర్ బాబు లు మాట్లాడుతూ నిన్నటి రోజున నెల్లూరు నుంచి పగటివేషగాళ్ళు మాజీ ఎమ్మెల్యే నివాసానికి వచ్చి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దగ్గర మెప్పు పొందడానికి పెయిడ్ ఆర్టిస్టులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.వాఫ్ బోర్డు గురించి సుప్రీంకోర్టులో వాదనలు జరుగుతుంటే కావలి వైసీపీ లో మాట్లాడే వారు లేక నెల్లూరు నుంచి వచ్చి మతాలను రెచ్చగొట్టేలా మాట్లాడడం సరికాదని అన్నారు. కొద్ది కూడా సంస్కారం లేకుండా మైనారిటీ మహిళల ఫోటోలను మార్ఫింగ్ చేస్తూ కించపరిచేలా సోషల్ మీడియాలో ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముస్లింలకు ఎప్పుడో తోడుగా ఉంటారని అలాంటి వారి గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ముస్లింల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని అది ప్రజలకు కూడా తెలుసని పగటివేషగాళ్ళు ఎన్ని మాట్లాడిన ప్రజల నమ్మరని హితవు పలికారు. టిడిపి నాయకులు ఎవరో వైసీపీలో చేరేందుకు ఫోన్లో మాట్లాడుతున్నారని అంటున్నారే దమ్ముంటే రండి బ్రిడ్జి సెంటర్లో తేల్చుకుందాం అంటూ సవాల్ విసిరారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి లను ఇళ్లకు పంపిన బుద్ధి రాలేదని అన్నారు.మరోసారి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని లేకుంటే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.

# ఉచ్చులో చిక్కుకుని చిరుత మృతి

మదనపల్లె అర్బన్ (అన్నమయ్య జిల్లా) :నివాస్ న్యూస్ ప్రతినిధి అటవీ ప్రాంతంలో వేటగాళ్ల ఉచ్చులో చిక్కుకున్న చిరుత పులి ఫారెస్ట్ అధికారుల వైఫల్యం వల్ల మృతి చెందింది. ఈ ఘటన అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలంలోని పొన్నేటిపాలెం సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం%8%% పొన్నేటిపాలెం సమీపంలోని పోలాల వైపు నీటి కోసం వెళ్లిన ఆడ చిరుత ప్రమాదవశాత్తు వేటగాళ్ల వేసిన ఉచ్చులో చిక్కుకుంది. గమనించిన గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారాన్ని అందించారు. ఫారెస్ట్ సిబ్బంది బీట్ ఆఫీసర్లు సుమిత, జయరాం, ఉమాదేవి, ఎఫ్ఆర్ఒ జయప్రసాద్ రావు, సబ్ డిఎఫ్ఒ శ్రీనివాసులు అక్కడకు చేరుకున్నారు. చిరుతను రక్షించేందుకు తీసుకోవలసిన ప్రణాళికలను అధికారులు సిద్ధం చేయలేకపోయారు.

# ప్రజలకు విద్యుత్ అసౌకర్యం కలగకుండా చూడాలి

## ట్రాన్స్కో, డిస్కం అధికారులకు మంత్రి సుభాష్ ఆదేశాలు

## 132 కెవి పునర్నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి సుభాష్, ఎంపీ హరీష్



అమలాపురం/కె. గంగవరం నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 17 : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నుంచి కొత్తపేట, ముమ్మిడివరం లకు విద్యుత్ సరఫరా చేసే 132 కెవి టవర్ కూలిపోయిన నేపథ్యంలో టవర్ పునర్నిర్మాణ పనులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు), రామచంద్రపురం ఆర్డీవో అఖిలప్రియ ఇతర అధికారులతో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెండు రోజుల క్రితం భారీగా వీచిన గాలులకు గంగవరం మండలం సుందరపల్లి - కొత్తకోట గ్రామాల మధ్య ఉన్న 132 కెవి టవర్ కూలిపోయి విద్యుత్కు అంతరాయం ఏర్పడిన సంగతి తెలిసిందే,ఈ నేపథ్యంలో మంత్రి సుభాష్ ప్రజా ప్రతినిధులు, ట్రాన్స్కో, డిస్కం అధికారులతో కలిసి వెళ్లి పొలాల్లో జరుగుతున్న టవర్ పునర్నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. బొమ్మూరు నుంచి రామచంద్రపురం మీదుగా కొత్తపేట, ముమ్మిడివరం లకు విద్యుత్ సరఫరా జరుగుతున్న విషయం విధితమే.అకస్మాత్తుగా ఈ టవర్ నేల కూలిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. విద్యుత్ పునర్నిర్మాణ పనులు గురువారం సాయంత్రం కల్లా పూర్తి చేసి విద్యుత్ సరఫరా పూర్తిస్థాయిలో అందించాలని మంత్రి సుభాష్ ఆ శాఖల అధికారులును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు( బుచ్చిబాబు ), రామచంద్రపురం ఆర్డీవో అఖిలప్రియ, ట్రాన్స్కో సి ఇ శ్యాం ప్రసాద్, ఎస్ఇ గురు బాబు, ఈ శ్రీధర్ రెడ్డి, ఏడి జీవివి సత్యనారాయణ, ఏ ఈ వెంకటేశ్వరరావు, పలు రైతులు, ఆయా గ్రామ ప్రజలు హాజరయ్యారు.మంత్రి సుభాష్ క్షేత్రస్థాయి పర్యటనతో విద్యుత్ టవర్ పునర్నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లాలో రబీకి 3 లక్షల పైగా ఎకరాలకు సాగునీరు

- 41 టీఎంసీలు నీటిని కేటాయిస్తూ సాగునీటి సలహా మండలి తీర్మానం
- కావలి కాలువ, డి ఆర్ ఛానల్ పనులు చేపట్టాలి: కావలి ఎమ్మెల్యే





కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా జిల్లాలో రెండో పంట రబీకి సంబంధించి 3లక్షల పైగా ఎకరాలకు 41 టిఎంసిల నీటిని కేటాయిస్తూ సాగునీటి సలహామండలిలో తీర్మానించారు. గురువారం నెల్లూరు నగరంలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సాగునీటి సలహామండలి సమావేశం జిల్లా కలెక్టర్ ఆనంద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, కావలి, సర్వేపల్లి, నెల్లూరు రూరల్, కోవూరు, ఉదయగిరి, ఎమ్మెల్యేలు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కాకర్ల సురేష్, , ప్రాజెక్టు, డిస్ట్రిబ్యూటరీ, నీటిసంఘాల అధ్యక్షులు, రైతుసంఘాల నాయకులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమశిల, కండలేరు జలాశయాల్లో ప్రస్తుత నీటి నిల్వలు, ఎంతమేర రబీ పంటకు నీటిని కేటాయించాలి, చెన్నై, తిరుపతికి తెలుగుగంగ ద్వారా నీటి కేటాయింపులు, సాగునీటి కాలువల నిర్వహణ, పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు, లష్కర్లకు జీతాల బకాయిల చెల్లింపు మొదలైన అంశాలపై మంత్రి ఆనం, ఎమ్మెల్యేలు, జిల్లాలో నూతనంగా ఎన్నికైన నీటి సంఘాల అధ్యక్షులు ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారం చేపట్టిన తరువాత సకాలంలో వర్షాలు పడి అన్నదాతలు సంతోషంగా వున్నారన్నారు. కావలి కాలువ, దగదర్తి డిఆర్ ఛానల్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. డిఆర్ ఛానల్ పరిధిలో 70వేల ఎకరాలకు నీరందించాల్సి వుందన్నారు. సాగునీరు వదిలేందుకు ముందుగానే కాలువల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. మే 10లోగా నీరు విడుదల చేయాలన్నారు.

# దివ్యాంగులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన సంధ్యారాణి దుర్గాప్రసాద్



ముమ్మిడివరం నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 17 :తన పుట్టినరోజు సందర్భంగా దివ్యంగులుకు మానసిక వికలాంగులుకు నూతన వస్త్రాలను జనిపెల్లి సంధ్యారాణి దుర్గాప్రసాద్ పంపిణీ చేశారు. డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి పల్లిపాలెం గ్రామానికి చెందిన సిఆర్పిఎఫ్ జవాన్ జనిపెల్లి ప్రసాద్ శ్రీమతి సంధ్యారాణి పుట్టినరోజు వేడుకలు మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో నిర్వహించారు. .... తన దగ్గర ఉన్న కొంతలోనే పేదలకు పెట్టడం ద్వారా మానవ సేవ చేస్తుంటారు సంధ్యారాణి , మనుషులు ఎందరో ఉంటారు కానీ మానవత్వం నిండిన మనసులు కొందరే ఉంటారు... ఆ కొందరిలో ఒకరు సంధ్యారాణి,, సాధారణంగా పుట్టినరోజు అంటే కుటుంబ సభ్యుల మధ్య హంగు, ఆర్భాటాలతో జరుపుకుంటారు. సంధ్యారాణి మాత్రం నిడారంబరంగా వికలాంగుల పిల్లల మధ్య జరుపుకున్నారు.... పుట్టినరోజు కేక్ కటింగ్ చేసి వికలాంగ విద్యార్థిని, విద్యార్థులకు కేక్ తినిపించి, నూతన వస్త్రాలను అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సంధ్యారాణి కుమారుడు కళ్యాణ్ కుమార్, కుమార్తె దివ్య తదితరులు పాల్గొన్నారు....

# తాసిల్దారుగా మేరీ కనకం....



రెంటచింతల నివాస్ న్యూస్ ప్రతినిధి రెంటచింతల ( ఏప్రిల్ 17 ) రెంటచింతల తాసిల్దారుగా మేరీ కనకం నియమిస్తూ జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఈమె మిట్టగుడిపాడు విఆర్ఓ గా, డీటీగా పనిచేశారు . ఇప్పటిదాకా పనిచేసిన తాసిల్దారుగా అర్జున్ నాయక్ తాత్కాలికంగా పనిచేసి శ్రావల్యాపురం బదిలీ అయినారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత ఐదో ఎమ్మార్వో బాధ్యతలు స్వీకరించటం గమనార్హం.

# రాష్ట్ర మెప్మా మేనేజింగ్ డైరెక్టర్ ని కలిసిన ఒంగోలు పట్టణ దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షులు పసుమర్తి రాజేష్

సింగరాయకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 17జిల్లా కేంద్రమైన ఒంగోలు పట్టణంలోని, మెప్మా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ తేజ్ భరత్ ఐఏఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ దివ్యాంగుల సమాఖ్య నూతన కార్యవర్గం ఈ సందర్భంగా పట్టణ దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షులు పసుమర్తి రాజేష్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మరుగున పడి ఉన్న దివ్యాంగుల సమాఖ్య గురించి గారి దృష్టికి తీసుకుని వెళ్లిన వెంటనే కొన్ని రోజులలోనే కార్యవర్గాన్ని ఏర్పాటు చేసేలా మౌఖిక ఆదేశాలు జారీ చేసి దివ్యాంగుల సమాఖ్య ఏర్పాటు అయ్యేలా చొరవ చూపించిన మెప్మా మేనేజింగ్ డైరెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే జాతీయ విభిన్న ప్రతిభావంతుల హక్కుల సాధన ట్రస్ట్ ద్వారా దివ్యాంగుల చట్టం 2016 పుస్తకమును మరియు పోస్టర్ను మేనేజింగ్ డైరెక్టర్ గారు ఆవిష్కరించి వీటి ప్రతులను ప్రతి ఒక్కరికి అందించాలనే ఉద్దేశంతో ట్రస్ట్ అధ్యక్షురాలు మక్కెన సులోచన రాణి కృషి అభినందనీయం అని అన్నారు కార్యక్రమంలో పట్టణ దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షులు పసుమర్తి రాజేష్ మదర్ తెరిసా దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షులు అమీర్ హంజా జాతీయ విభిన్న ప్రతిభావంతుల హక్కుల సాధన ట్రస్ట్ చైర్మన్



మక్కెన సులోచన రాణి దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ శివ కృష్ణ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# నేడు ప్రపంచ వారసత్వ దినోత్సవం ఘనంగా జరపాలని కోరిన జాస్తి

అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి వారసత్వంలో ఆంధ్రప్రదేశ్ స్మారకాలు కట్టడాలకు నిలయం అమరావతి మహాస్థూపానికి ప్రపంచ ఖ్యాతి, కళలకు వర్ణ చిత్రాలకు నిలయం లేపాక్షి, ఇండియన్ గ్రాండ్ క్యానియన్ గా గండికోట ప్రసిద్ధి పర్యాటకులకు ప్రజలకు ప్రపంచ వారసత్వ దినోత్సవ శుభాకాంక్షలు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు జాతీయ ఉపాధ్యక్షులు, అఖిల భారత పంచాయతి పరిషత్ (న్యూఢిల్లీ ) మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని అధికారికంగా అంతర్జాతీయ స్మారక చిహ్నాలు మరియు ప్రదేశాల దినోత్సవం అని పిలుస్తారు , దీనిని మొదట 1982లో ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ స్మారక చిహ్నాలు మరియు ప్రదేశాలు ప్రతిపాదించింది. తరువాత దీనిని 1983లో యునెస్కో ఆమోదించింది. అప్పటి నుండి, ఏప్రిల్ 18 వ తారీకును సాంస్కృతిక వారసత్వం యొక్క ప్రాముఖ్యత మరియు భవిష్యత్ తరాల కోసం చారిత్రక మైలురాళ్లను సంరక్షించాల్సిన అవసరం గురించి అవగాహనను ప్రోత్సహించడానికి అంకితం చేశారుప్రపంచ వారసత్వ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత సాంస్కృతిక, నిర్మాణ మరియు సహజ స్మారక చిహ్నాల సంరక్షణను ప్రోత్సహిస్తుంది ప్రజలకు తెలియ చేస్తుంది ప్రజలను చైతన్య పరుస్తుంది వారసత్వ పరిరక్షణలో సమాజాల పాత్రను హైలైట్ చేస్తుంది.పట్టణీకరణ, యుద్ధం, నిర్లక్ష్యం మరియు వాతావరణ మార్పు వంటి ముప్పుల గురించి అవగాహన పెంచుతుంది. ప్రపంచ వారసత్వ ప్రదేశాలకు సంబంధించిన పర్యాటకం మరియు విద్యను, స్మారకాలు కట్టడాల విలువలను ప్రభుత్వాలు ప్రజలకు తెలిసే విధంగా ప్రోత్సహిస్తున్నాయి ప్రచారం నిర్వహిస్తున్నాయి ఆంధ్రప్రదేశ్ పర్యాటకులకు స్వర్గధామం ఇక్కడ చారిత్రక వారసత్వ ప్రదేశాలు కోకోల్లలు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన అమరావతి మహా స్తూపం, బౌద్ధ



శిల్పాలకు నిలవమైన అమరావతి మ్యూజియం, ప్రపంచంలోనే రెండో ద్వీపకల్ప మ్యూజియం గా వెలుగొందుతున్న నాగార్జునకొండ, అనుపు , భట్టిప్రోలు, శిల్పకళలకు వర్ణ చిత్రాలకు నిలయమైన లేపాక్షి, గండికోట, శాలి హుండం, శంకరం గుంటుపల్లి కేవ్స్, ఉండవల్లి గుహలు చరిత్రకు సాక్ష్యాలు వీటిని అభివృద్ధి చేస్తే భావితరాలకు వారసత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి అపారమైన ఆదాయం ఉంటుంది అని అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు చరిత్రకారుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అన్నారు

# రాజమండ్రి మార్కెట్ కమిటీ చైర్మన్ గా మార్ని

రాజమండ్రి : నివాస్ న్యూస్ ప్రతినిధి రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మార్ని వాసుదేవరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తి తో మాట్లాడుతూ 1959 నుండి 60 వరకు చిట్టూరి ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో సిపిఐ ఎం కమ్యూనిస్టు పార్టీలో పని చేయడం జరిగిందని, తరువాత జనతా పార్టీలో కూడా చేయడం జరిగిందని అదే విధంగా పాఠం శెట్టి అమ్మి రాజు ఎమ్మెల్యేగా నెక్కంచుకోవడం జరిగిందని, తరువాత 1982లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుండి ఆయన ఆశయాలకు ఆకర్షితులై అప్పటినుండి పార్టీకిఅనుగుణంగా ఇప్పటివరకు గిరజాల వెంకట నాయుడు , చందన రమేష్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి సిటీలో పనిచేస్తున్నప్పుడు నుండి వెన్నంటూ ఉండి అందరి సహకారం చేస్తూ ఉన్నానన్నరు. 2014లో గోరంట్ల బచ్చయ్య చౌదరి రూరల్ లో పోటీ చేసినప్పుడు నుండి ఆయనతో కలిసి మెలిసి ఉండడంతో 2014లో మండల పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించారు. దీంతో మండల అభివృద్ధికి పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసుకుని రావడం జరిగిందని .ఎప్పటికప్పుడు పార్టీని ముందుకు తీసుకుని వెళ్లడం జరుగుతుందన్నారు. 2019 ఎన్నికల తర్వాత పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా పదవి అప్పగించారని అప్పటినుండి పార్టీ బాధ్యతలు చేస్తున్నానని 2024లో పార్టీ బలోపానికి కృషి చేయడంతో ఇప్పుడు నా మీద నమ్మకంతో మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా బాధ్యతలు



అప్పగించిన గోరంట్ల బుచ్చి చౌదరి గారికి నా కృతజ్ఞతలు అని తెలిపారు. రానున్న రోజుల్లో నాకు అప్పగించిన మార్కెట్ కమిటీ బాధ్యతలు మరింతగా కృషిచేసి అరటి, పుచ్చకాయలు మార్కెట్లలో పూర్వపు వైభవం తీసుకుని వస్తానన్నారు. గతం కంటే మార్కెట్ యార్డ్ ని మరింత అభివృద్ధి పథంలో తీసుకుని వెళ్తానని నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని దీనికి అందరి సహకారంతో ముందుకు వెళ్తానని ఆయన ప్రజాశక్తికి తెలిపారు . రైతు కుటుంబానికి చెందిన మార్నివాసుదేవరావుకు సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయంపై, ప్రస్తుత రైతు సమస్యలపై అవగాహన ఉండడంతో, టీడీపీ అభ్యున్నతికి కృషిచేయడంతో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అధిష్టానానికి సిఫార్సు చేయడంతో పదవి వరించింది నాయకులు, కార్యకర్త అభిమానులు తెలుపుతున్నరు ఈ సందర్భంగా ఆయన ఇంటి వద్ద కార్యకర్తలు నాయకులతో సందడి వాతావరణం నెలకొంది.

# వడ్డాది సబ్ పోస్ట్ ఆఫీస్ లో రూ.67855లు నగదు చోరీ

బుచ్చయ్యపేట నివాస్ న్యూస్ ప్రతినిధి మండలంవడ్డాది సబ్ పోస్ట్ ఆఫీస్ లో చోరీ జరిగింది. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో వీరవిల్లి అగ్రహారం రోడ్డులో ఉన్న పోస్ట్ ఆఫీస్ లోకి బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి రూ. 67855లు నగదు అపహరించుకుపోయారు. గురువారం ఉదయం పోస్ట్ ఆఫీస్ కి వచ్చిన బ్రాంచి పోస్ట్ మేనేజర్ రాంబాబు దొంగతనం జరిగిన విషయాన్ని గుర్తించారు. బ్రాంచి చెస్ట్ బాక్సులో ఉన్న నగదు అపహరించుకుపోయినట్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్థానిక ఎస్సై ఏ శ్రీనివాసరావు



సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. బుధవారం విధి నిర్వహణలో ఉన్న బీపీఎం నాగేంద్రతోను, సిబ్బందితోను లావాదేవీలపై విచారణ చేసారు.

# బ్లాక్ లింగరీలో శర్మా గాళ్ దుమారం



నేహా శర్మ పరిచయం అవసరం లేదు. రామ్ చరణ్ చిరుత చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగులో నటించలేదు. మొదటి సినిమాతోనే రామ్ చరణ్ తో ప్రేమలో పడిందని అందువల్ల తనకు తిరిగి ఇక్కడ అవకాశాలు రాలేదని కూడా అప్పట్లో ప్రచారమైంది. ఇటీవల తానాజీ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించింది నేహాశర్మ. ఆ తర్వాత వరుసగా భారీ చిత్రాలకు కమిటైంది. అంతకుమించి వరుస ఫోటోషూట్లతో అభిమానులను కట్టి పడేస్తోంది. తాజాగా నేహాశర్మ ఇన్నర్ అందాల కవ్వింపు హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ బాడీకాన్ కటౌట్ డ్రెస్ లో నడుము అందాలను ప్రదర్శిస్తుంటే యూత్ గుండెల్లో గుబులు రేగుతోంది. నేహా టూ హాట్ గా కనిపిస్తోంది. క్రూక్- క్యా సూపర్ కూల్ హై హమ్- యమ్లా పగ్లా దీవానా 2- తాన్హాజీ సహా మరిన్ని హిందీ చిత్రాలలో నటించిన అందాల సుందరి నేహా శర్మ కు హాటెస్ట్ గాళ్ గా ఉన్న గుర్తింపు పెద్ద ప్లస్. ఈ గుర్తింపే అవకాశాలు తెస్తోంది. 34 ఏళ్ల ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దాదాపు 14.8 మిలియన్ల మంది అనుచరులకు నిరంతర ఫోటోషూట్లతో ట్రీటిస్తోంది. టూపీస్ దుస్తులతో దుమారం రేపడం.. మినీ టాప్ లు.. బాడీ-హగ్గింగ్ స్కర్ట్ లతో ఊరించడం.. బికినీలతో హీటెక్కించడం నేహాకు కొత్తేమీ కాదు. అందమైన నెక్ లైన్ పుష్కలమైన స్కర్ట్ లో టోన్డ్ మిడ్ రిఫ్ ను ఆవిష్కరిస్తుంది.

శర్మ సిస్టర్స్ సందడే వేరు!

శర్మ సిస్టర్స్ ని విడి విడిగా చూడడం చాలా అరుదు. జిమ్ కి వెళ్లినా .. పబ్ కి వెళ్లినా .. మార్కెట్ కి వెళ్లినా లేదా ఇంట్లో సరదాగా సమయాన్ని గడిపినా.. ఒకరితో ఒకరు కలిసి ఎంతో ఫన్ ని క్రియేట్ చేస్తుంటారు. తన సోదరి నేహాశర్మతో కలిసి ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.నేహా ఫిట్నెస్ ఫ్రీక్. నిరంతరం తన సోదరితో జిమ్ కి వెళుతుంది. అభిమానులందరినీ ప్రేరేపిస్తుంది. ఓవైపు సినిమాల్లో వెబ్ సిరీస్ లలో నటిస్తూనే సిస్టర్స్ ఓటీటీలోనూ ప్రయోగాలు చేస్తున్నారు.

# నడుము నాభి అందాలు చూపిస్తూ రెచ్చగొడుతోంది

బాలకృష్ణ రూలర్ సినిమాతో పాటు పలు తెలుగు మరియు ఇతర భాష చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ వేదిక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలా సందడి చేస్తోంది. సినిమాల్లో ఆఫర్స్ తక్కువ వస్తున్న కూడా సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలా నడుము నాభి అందాలని చూపిస్తూ కుర్రకారుకు మతి పోగొట్టే విధంగా ముద్దుగుమ్మ వేదిక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ వాటి వల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనేది క్లారిటీ లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్ గా నాభి నడుము అందాలను చూపించడంతో కుర్రకారు మతి పోగొడుతోంది. అందమైన వేదిక ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా కొత్త హీరోయిన్ మాదిరిగా నాజూకు అందాలతో నడుము అందాలతో కుర్ర కారు మతి పోగొట్టుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోలు కాస్త ఈమె వైపు చూస్తే బాగుంటుందని.. తప్పకుండా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈమె మారే అవకాశం ఉంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. బాలకృష్ణ తో సినిమా చేసిన తర్వాత తెలుగులో కొన్ని ఆఫర్స్ వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించిందట ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడిగా నటించేందుకు ఆశపడుతోంది. ఇలాంటి అందాల



ఆరబోత చేస్తే ఇప్పుడు కాకుండా మరి కొన్నాళ్లకైనా తప్పకుండా యంగ్ స్టార్ హీరోలకు ఈమె వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తుందేమో చూడాలి.

# ఎంతకాలానికి పెళ్లి.. పిల్లల గురించి క్లారిటీగా మాట్లాడింది

గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల ఆయుష్షు చాలా తక్కువగా చెబుతుంటారు. అయితే.. అలాంటి లెక్కల్ని తప్పుగా తేల్చేసిన బ్యూటీలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి.. ఒక వెలుగు వెలిగి.. అంతలోనే కనిపించకుండాపోయిన భామలకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు కంటిన్యూ అవుతున్న వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. అప్పుడు ఇప్పుడు మిల్కీ బ్యూటీ అన్నంతనే గుర్తుకు వచ్చే తమన్నా భాటియా.. పదమూడేళ్ల చిరు ప్రాయం నుంచే సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె వయసు 32 ఏళ్లపైనే. గ్లామర్ ప్రపంచంలో ఇంతకాలం కంటిన్యూ అవుతున్న అతి కొద్ది బ్యూటీల్లో తమన్నా ఒకరు. మిగిలిన హీరోయిన్ల మాదిరి గాసిప్స్ తన మీద రాకుండా ఆమె జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతారు. థర్టీకి దగ్గరకు వచ్చేసరికి హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని.. కాస్తంత గ్యాప్ ఇచ్చి




సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయటం ఈ మధ్యన చూస్తున్నాం. కానీ.. తమన్నా మాత్రం పెళ్లి ముచ్చటే తీసుకురాదు. అలాంటి ఆమె తాజాగా తన తీరుకు భిన్నమైన మాటల్ని చెప్పుకొచ్చింది. తాను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. పెళ్లికి సంబంధించిన ప్రస్తావనతో ఆపని ఆమె.. పిల్లల్ని కనాలనికూడా అనుకుంటున్నట్లు చెప్పి ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే.. పెళ్లి.. పిల్లల విషయాల్ని మాట్లాడేందుకు మక్కువ చూపని ఆమె.. ఇప్పుడు అందుకు భిన్నంగా ఒక్కసారిగా పెళ్లి.. పిల్లల్ని కనే విషయాన్ని తేల్చి చెప్పిన వైనం చూస్తే.. పెళ్లికి సంబంధించిన శుభవార్త త్వరలో షేర్ చేసుకోనుందా? అన్న సందేహం కలుగక మానదు.

# నివాస్ న్యూస్ సినిమా

## ఫ్రీజర్ లోంచి బయటపడి బతికిపోయింది....!



కోల్డ్ స్టోరేజ్ గొడౌన్ (ఫ్రీజర్) లో లాక్ అయిపోయిన ఒక అందమైన అమ్మాయి బతుకు పోరాటం నేపథ్యంలో 'మిలీ' అనే ఇంట్రెస్టింగ్ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నిజఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. చలికి గడ్డకట్టిపోయే సన్నివేశంలో జాన్వీ కపూర్ ఎలాంటి పోరాటం సాగిస్తోందో ఇంతకుముందే ట్రైలర్ లో వీక్షించాం. గగుర్పొడిచే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో మిలీ ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టించింది.